క్లుప్తంగా

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన రేపు

ఎటపాక: మండలంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబులు శుక్రవారం పర్యటించనున్నారు. చోడవరంలో ఉదయం 10గంటలకు గ్రామ సచివాలయం ప్రారంభిస్తారని, 10.30గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. గొమ్ము కొత్తగూడెం సచివాలయం పరిధిల మధ్యాహ్నం 2 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నట్టు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కలశ జ్యోతి, శూలాల ప్రదర్శన

అనకాపల్లి: పట్టణంలోని గవరపాలెం గంగిరేవు చెట్టు వద్ద శ్రీగంగపరదేశమ్మ భవానీ భక్తుల ఆధ్వర్యంలో దుర్గమ్మ చండీయాగం, కలశజ్యోతి ప్రదర్శన బుధవారం నేత్రపర్వంగా జరిగింది. అంతకు ముందు భవానీ భక్తులు శూలాలు ధరించి నిర్వహించిన అమ్మవారి ఘటాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భవానీ భక్తులు శ్రీరాం, మద్దాల శ్రీను, కె.సుబ్బు, కె.వెంకట, బి.వర, వి.మహేష్, ఎం.గోపి, బి.ఆది, ఎం.సుబ్బు, పి.యుగంధర్, భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ



బీమా చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న పార్టీ కన్వీనర్ నరసింగరావు

డుంబ్రిగుడ: మండలంలోని సొవ్వ పంచాయతీ దేముడువలస గ్రామానికి చెందిన వంతల ధనుంజయ్(45) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా సొమ్మును మండల పార్టీ కన్వీనర్ పాంగి నరసింగరావు బుధవారం అందజేశారు. నాయకులు రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సద్దు, గ్రామ సచివాయ సిబ్బంది నంద, వలంటీర్లు గోపాల్, తిరుపతిరావు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



అగ్నిగుండం తొక్కుతున్న భవానీ మాలధారులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని దుర్గమ్మతల్లి ఆలయ సన్నిధిలో అగ్నిగుండం కార్యక్రమం మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. గురుభవానీలు నాగేశ్వరరావు, గాండు, చకమోనో, కేశవరావుల ఆధ్వర్యంలో అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనాలు చేశారు. అనంతరం భవానీ మాలధారులు అగ్నిగుండం తొక్కడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



వాహనచోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సీఐ రమేష్

జి.మాడుగుల: మండల కేంద్రంలో మూడ్లు జంక్షన్ వద్ద జీపు, ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ నిబంధనలపై సీఐ రమేష్ బుధవారం అవగాహన కల్పించారు. వాహన సామర్థ్యాన్ని మించి అధిక ప్రయాణికులు ఎక్కించుకొని అధిక వేగంగా ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ఓవర్‌లోడ్ తగ్గించాలని, మద్యం సేవించి వాహనాలు నడమవద్దని ఆయనప సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, వాహన రికార్డులు దగ్గర ఉంచుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వాహనాల్లో గంజాయి వంటి మాదకద్రవ్యాలు తరలిస్తే జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు, జీపు యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



పోషకం..సంపూర్ణం



చింతపల్లిరూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్తులకు అరకొర సేవలందేవి. టీడీపీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ సెంటర్లు అధ్వానంగా ఉండేవి.. అద్దె ఇళ్లల్లోని కొనసాగేవి... అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఎటువంటి సేవలు అందేవి కావు.. కనీసం చిన్నారులకు ఆహార పంపిణీ జరిగేది కాదు..రోజుల తరబడి సెంటర్లు మూతబడి ఉండేవి.. అదంతా గతం ..ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలు ఆరోగ్య నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారు. ఇందులో భాగంగా ఆరోగ్య కేంద్రాలతో పాటు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు బాసటగా నిలిచే అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. కోట్లాది రూపాయలతో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషన్ పథకం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. దీంతో పాటు చిన్నారుల కోసం ప్రీప్రైమరీ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఇంటికే పోషకాహారం

గర్భిణులు, చిన్నారులు, బాలింతల్లో రక్తహీనత అధిగమించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుంది. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ పథకాల కింద వారికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుంది. నెలలు నిండిన గర్భిణులు, వివిధ ఆరోగ్య సమస్యలు బాధపడే బాలింతలు, చిన్నారుల సంరక్షణ వంటి కారణాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ఇంటికే పౌష్టికాహార కిట్లను అందించాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా నెలకి రెండు విడతలుగా అందించేలా చర్యలు తీసుకుంది.

- చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ కొత్తురుబయలు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు-4, బాలింతలు -5, చిన్నారులు-24 మంది ఉన్నారు.
- చింతపల్లి- 1 అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణులు-15, బాలింతలు-17, చిన్నారులు-113 మంది ఉన్నారు.
- మండలంలోని అంతర్ల అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు-3, బాలింతలు-5, చిన్నారులు-57 మంది ఉన్నారు.
- మండలంలోని పెదబరడ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణులు-7, బాలింతలు-3, చిన్నారులు- 48 మంది ఉన్నారు.
- మండలంలోని బయలుకించంగి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు- 7, బాలింతలు- 6, చిన్నారులు- 54 మంది ఉన్నారు.



చింతపల్లిలో అంగన్‌వాడీ సెంటర్



అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహారంతో లబ్ధిదారులు



అంగన్‌వాడీ సెంటర్‌లో భోజనాలు చేస్తున్న చిన్నారులు

- వైఎస్సార్ పోషన్ కిట్‌లో సరుకులు
- మల్టీ గ్రెన్ ఆటా-2 కిలోలు ,రాగి పొడరు-1 కేజీ, బెల్లం-అర కిలో, చక్కి అర కిలో, ఖర్జూరం- అర కిలో ప్యాకెట్లు ఉంటాయి. అవి కాకుండా గర్భిణులు, బాలింతలకు బియ్యం-3 కిలోలు, కందిపప్పు అర కిలో, నూనె, 25 గుడ్లు, పాలు- ఐదు లీటర్లు, 6 నెలలు నుంచి 3 సంవత్సరాల వయస్సు చిన్నారులకు: 30గుడ్లు, ఆరు లీటర్ల పాలు, బాలమృతం రెండున్నర కిలోలు అందజేస్తున్నారు.

మండలం: చింతపల్లి	
పంచాయతీలు	: 17
అంగన్‌వాడీ కేంద్రాలు	: 245
మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు	: 109
మినీ సెంటర్లు	: 145
లబ్ధిదారులు	:10,523
బాలింతలు	: 991
గర్భిణులు	: 796
చిన్నారులు	:
7 నెలలు నుంచి 3 సంవత్సరాలు	: 4,698
3 నుంచి 6 సంవత్సరాలు	:4,038



బాలింత ఇంటికే పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

పోషకాహారంపై అవగాహన



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలలో రెండు విడతలుగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. ఫేస్ రికగ్నైజింగ్ యాప్ ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది నమోదు చేసి లబ్ధిదారులకు సరకులు పంపిణీ చేయిస్తున్నాం. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలి.

– రమణి, ఐసీడీఎస్, సీడీపీవో, చింతపల్లి

ఆనందంగా ఉంది



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో, సక్రమంగా పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. జగనన్న ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి సారించడం హర్షణీయం. గర్భిణులు, బాలింతలకు ఇబ్బంది లేకుండా ఇంటికి సరకులు అందించడం చాలా ఆనందంగా ఉంది.

– ప్రసన్న లక్ష్మి, బాలింత, చింతపల్లి

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



సింగర్భలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



కామయ్యపేటలో విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న వార్డు సభ్యులు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

హుకుంపేట: జిల్లా వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు పండగలా జరుగుతున్నాయి. క్రీడాకారులు ఉత్సాహంగా..ఉల్లాసంగా క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేస్తున్నారు. దీంతో పాటు క్రీడాకారులకు స్నాక్స్, భోజనాలు ఏర్పాటుచేస్తున్నారు. వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. హుకుంపేట మండలంలోని తీగలవలస పంచాయతీ కామయ్యపేటలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో విజేతలకు వార్డు సభ్యులు కె.కోటిబాబు, వలంటీర్ అర్జున్ నగదు బహుమతి అందజేశారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో బుధవారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో జి.ఎం.కొత్తూరు టీమ్‌పై వై.బి.గొందూరు టీమ్ విజయం సాధించింది.

చింతపల్లిరూరల్: మండలంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను కిటముల సర్పంచ్ గెమ్మెలి రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి శివ, వార్డు సభ్యుడు దేవుడుబాబు, నాయకులు పోతురాజు, అప్పారావు, సన్యాసిరావు పర్యవేక్షించారు.

రంపచోడవరం: ముసురుమిల్లిలో ఆటల పోటీలను వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎంపీటీసీ వంశీ కుంజ, సర్పంచ్‌లు కోసు రమేష్‌బాబుదొర, మిర్తివాడ ఆనంద్‌రెడ్డిలు ప్రారంభించారు. పెద్దగెద్దాడలో సర్పంచ్ వడగల ప్రసాద్ పోటీలను ప్రారంభించారు. బందపల్లిలోని ఆశ్రమ పాఠశాల మైదానంలో పోటీలు నిర్వహించారు.

అడ్డతీగల: మండల వ్యాప్తంగా 17 గ్రామ సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో 191 జట్లకు సంబంధించి 1746 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, 97 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో బాపన్నదొర చెప్పారు.

మారేడుమిల్లి: జీయంవలస మండలంలోని కుండాడలో పోటీలను సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. నాయకులు రాధాకృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని నల్లకుంటలో ఆటల పోటీలను సర్పంచ్‌లు శివకనకరాజు, తైలం రాములమ్మ ప్రారంభించారు. పంచాయతీల కార్యదర్శులు, కన్వీనర్లు, సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.

కూనవరం: చినార్కూరు సచివాలయంలో మహిళలు, రేగులపాడు సచివాలయంలో యువకులు కబడ్డీ ఆడారు.

రాజవొమ్మంగి: మండలంలోని ఆడుదాం ఆంధ్రా పోటీల్లో 66 జట్లు పాల్గొవాల్సి ఉండగా, 25 టీమ్‌లు పాల్గొన్నట్టు ఎంపీడీవో విజయ రంగారావు చెప్పారు. ఇప్పటివరకు వాలీబాల్, క్రికెట్, టెన్నికాయట్ ఈవెంట్లు జరిగాయన్నారు.



వీరవరంలో షటిల్ ఆడుతున్న మహిళలు



బందపల్లిలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



మారేడుమిల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి



గౌరిదేవిపేటలో బౌలింగ్, బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు



గౌరీదేవిపేట మైదానం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరం



చినార్కూర్‌లో కబడ్డీ ఆడుతున్న మహిళలు



రాజవొమ్మంగిలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఆత్మీయ సన్మానం

కొయ్యూరు: మండలం నుంచి బదిలీ వెళ్తున్న సీఐ స్వామినాయుడును బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ , జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్.ముసిలినాయుడుమాట్లాడుతూ సీఐ స్వామినాయుడు నిత్యం ప్రజలతో ఉంటూ, ప్రజా మన్ననలు పొంది, విశేష సేవలందించారన్నారు. తహసీల్దార్ తిరుమలరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా సీఐ స్వామి నాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, సర్పంచ్‌లు పి.సింహాచలం, సోమన్నదొర, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, రిషీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఎస్‌ఐలు నాగేంద్ర, రాజారావు, లోకేష్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



బూరుగపల్లిలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

- గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం
- ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి గ్రామస్తుల ఘన స్వాగతం

రాజవొమ్మంగి: ప్రజా సంక్షేమం, ప్రతి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, కోట్లాది రూపాయలు వెచ్చిందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చెప్పారు. మండలంలోని బూరుగపల్లి, వయ్యేడు, శాంతినగర్, శ్రీరాంనగర్, ముర్లవానిపాలెం ప్రాంతాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో 357 గృహాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఆయా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రాజవొమ్మంగి పంచాయతీలో నాలుగున్నరేళ్లలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల కోసం ప్రభుత్వం రూ.67.5 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఆయా నిధులతో రోడ్లు, కల్వర్టులు, ఇంటింటికీ కుళాయిలు, వంతెనలు, సచివాలయ భవనాలు, ఆర్‌బీకే నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు సంక్షోభాన్ని చూశారని... నేడు జగనన్న పాలనలో సంక్షేమాన్ని చూస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క సంక్షేమ పథకం అమలుచేసినా దాఖలాలు లేవని, చంద్రబాబు మరియు అనుయాయులు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని గుర్తు చేశారు. ప్రతి ఇంటికి మంజూరైన మరుగుదొడ్ల నిధులను స్వాహా చేశారని, దీంతో ఆడపడచులు అత్యవసరాల కోసం గ్రామ శివారుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిన సమస్య వచ్చింది కదా అని అడిగారు..నేడు ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ఇంటికి అందుతున్నాయన్నారు. సామాజిక పింఛన్లను వలంటీర్లు ఇంటికే తీసుకొచ్చి ఇస్తున్నారని, ప్రభుత్వ పథకాలు సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాకే జమ అవుతుందన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు ప్రభుత్వం అందజేస్తోందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అందరూ మద్దతు ఇచ్చి మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణలక్ష్మి, మిరియాల సత్యవతి, ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, , నాయకులు కుశరాజు, వెంకటరమణ, చంద్రరావు, దుర్గాప్రసాద్, వార్డు మెంబర్లు కళావతి, రాంబాబు, వెంకటరమణ, డిప్యూటి తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో విజయరంగారావు, ఏపీవో సురేష్‌కుమార్, ఏపీఎం ఆదినారాయణ, ఏఈ వీరభద్రరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఎస్‌ఐ రఘునాథరావు, ఎస్సీ హెచ్‌సీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పనితీరుపై ఎంఈవో ఆగ్రహం

ముంచంగిపుట్టు: మండలంలోని మారుమూల బుంగాపుట్టు, లక్ష్మిపురం పంచాయతీల్లో ఎంపీపీఎస్ మాలుగురాయి, డేంగంమజ్జిగూడ, జీపీఎస్ బిరిగూడ, సంగంవలస, ఎపీపీఎస్ సూత్తిగూడ, గర్రం, జీపీఎస్ బుంగాపుట్టు పాఠశాలలను బుధవారం ఎంఈవో కోడా కృష్ణమూర్తి ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల హోం వర్కు పుస్తకాలు దిద్దకపోవడం, చదవడం, రాయడం సైతం విద్యార్థులకు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చదవడం, రాయడం రాకపోతే ఎలా ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యపై కనీస సామర్థ్యాలు రాకపోతే కఠిన చర్యలు తప్పవని ఉపాధ్యాయులకు హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



మాలుగురాయి పాఠశాలలో పుస్తకాలు తనిఖీ చేస్తున్న ఎంఈవో కృష్ణమూర్తి

గ్రామాల్లో మేలుకొలుపులు

కొంకోట: మండలంలోని గ్రామాలు మేలు కొలుపుల భజన గీతాలతో ఆధ్యాత్మికను పెంచుతున్నాయి. ధనుర్మాసం పురస్కరించుకుని గ్రామాల్లో వేకువ జామున మేలుకొలుపు నిర్వహించడం ఆనవాయితీ. దీనివల్ల భక్తితోపాటు ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. తేగాడ, ఏఎస్ పేట, నరసింగబిల్లి తదితర గ్రామాల్లో భక్తులు వేకువ జామున గ్రామ వీధుల్లో హరినామ సంకీర్తనలు పాడుతూ, భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. సూర్యోదయానికి ముందే కార్యక్రమాన్ని ముగిస్తున్నారు. ఇలా భోగి వరకు మేలుకొలుపులు నిర్వహిస్తారు. కొంకోటలోని గవరపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో మేలు కొలుపు భజనలు ధనుర్మాసం ప్రారంభం నుంచి ఆలయ కమిటీ వ్యవస్థాపక ధర్మకర్త భీశెట్టి దుర్గానాగేశ్వరరావు పర్యవేక్షణలో మహిళలు నిర్వహిస్తున్నారు.

యూటీఎఫ్ సభ్యుల నిరసన

అడ్డతీగల: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఉపాధ్యాయులు బుధవారం దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్సీ, డీఏ, పిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేల పర్యటన

చింతపల్లి రూరల్: చింతపల్లిలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గురువారం పర్యటించనున్నట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి చెప్పారు. మండల కేంద్రంలో ఉదయం జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నాయకలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

చింతూరు: ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురువారం చింతూరు మండలంలో పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి బుధవారం తెలిపారు. పర్యటనలో భాగంగా ఏడుగురాళ్లపల్లి సచివాలయ పరిధిలోని కాటుకపల్లిలో మధ్యాహ్నం 12 గంటలకు, ఏడుగురాళ్లపల్లిలో మధ్యాహ్నం 2.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని ఆయన కోరారు.